ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 10-1-2025 | పేజీలు: 16

## మనుషులు, పశుపక్షదులకు హాని – ఎస్సై రాజశేఖర్..

**మందమర్రి, జనవరి 09(ప్రజాజ్యోతి):** మందమర్రి గాలిపటాలు ఎగురవేసే ఉత్సాహంలో తమ ప్రాణాలతో పాటుగా ఇతరుల ప్రాణాలకు హాని తలపెట్టవద్దని పట్టణ ఎస్సై రాజశేఖర్ అన్నారు. శుక్రవారం పట్టణంలో గాలిపటాలు, పాలు రకాల దారం అమ్మకాలు జరుపుతున్న దుకాణాల్లో హఠాత్తుగా తనిఖీలు నిర్వహించారు. మార్కెట్ ఏరియాలో ప్రజలు చిన్నారులతో ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా పిల్లలు పెద్దలు కలిసి సంతోషంతో ఎగురవేసే గాలిపటాల కోసం ఉపయోగిస్తున్న చైనా మాంజా ద్వారా ప్రాణ నష్టం వాటిల్లుతుందని అన్నారు. అనేకమంది వాహనదారులు, బాటసారులు తీవ్రంగా గాయపడిన ఘటనలు గురించి వివరించారు. మనం ప్రతి రోజు చూస్తున్న నోరు లేని మూగజీవాల మొదలు ఆకాశంలో ఎగిరే పక్షలు అడవిలో ఉండే జంతువులు చైనా మాంజా ద్వారా ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని అవగాహన కల్పించారు. నిషేధం విధించిన వస్తువులు అమ్మకాలు లేదా కొనుగోలు చేసిన కేసులు నమోదు చేసి జైల్ కు పంపిస్తామని హెచ్చరించారు.



# సంక్రాంతి సందర్భంగా చైనా మాంజా, లక్కీలాటరీలు లేకుండా పటిష్టమైన చర్యలు

- రోడ్డు భద్రత మహొత్సవ సంద ర్భంగా రానున్న రోజుల్లో ప్రత్యే క కార్యచరణ
- ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదా లను 20% తగ్గించడమే లక్ష్యం
- పోలీసు యూనిఫామ్ ప్రతిష్టకు భంగం వాటిల్లకుండా విదుల నిర్వఅబశ్రీశ్రీహణ చేపట్టాలి
- కోర్టు కేసులలో శిక్షల శాతం పెంచేలా దర్యాప్తు జరగాలి
- గ్రామాలలో సిసిటీవీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రోత్సహిం చాలి
- మహిళలకు, విద్యార్థినులకు, రఅబశ్రీశ్రీక్షణగా పోలీసు అక్క ద్వారా షీటీం ద్వారా పర్యవేక్షణ
- రికార్డులను ఎప్పటికప్పుడు న వీకరిస్తూ ఎలాంటి పెండె న్సీ లే కుండా చూడాలి
- జిల్లా పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావే శం
- ప్రతిభ కనబరిచిన 50 మంది సిబ్బందికి ప్రశంసా పత్రాలు

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

3లో



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 9, (ప్రజా జ్యోతి)**

రానున్న సంక్రాంతి సందర్భంగా చైనా మాంజా జిల్లా వ్యాప్తంగా లేకుండాసంక్రాంతి సందర్భంగా లక్కీ డ్రాలు, పేకాటలు, ఆసాంఘిక కార్యకలాపాలు జరగకుం డా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరం లో జిల్లా పోలీసు అధికారులతో నెలవా రి నీరసమీక్ష సమావేశం నిర్వ హించిన జిల్లా ఎస్పీ ఈ సంద ర్భంగా పలు సూచనలు చేశారు. సిబ్బందితో మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసోత్సవ

## నిర్మల్ ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష


- సంబంధిత అధికారులతో సమావేశం
- అన్ని శాఖల సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలి
- నిర్మల్ జిల్లా చరిత్ర తెలియజెప్పేలా కార్యక్రమాల ఏర్పాటు ఉండాలి
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

3లో



# మల్లిఖార్జునుడు బుక్కయ్యాడు..

- తప్పుడు పట్టా మార్పుపై కోర్టుకెక్కిన ఓ మహిళ
- తహసీల్దార్ సహా పలువురిపై కేసు నమోదుకు ఆదేశాలు జారీ..
- తహసీల్దార్ తో పాటు మరో ఎడుగురిపై కేసు నమోదు
- హర్షం వ్యక్తం చేస్తున్న భాదితులు



10లో

# నాగభూషణ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**బాసర జనవరి 9 ప్రజాజ్యోతి:** బాసర మండల కేంద్రములోని శ్రీ నాగభూషణ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలో పండుగ విశిష్టతను తెలిపే విధంగా పూర్వ వైభవం ఉట్టి పడేలా అలంకరణ చేసి పండుగను జరుపుకున్నారు. హరిదాసు కథలు, పురాతన కాలం మాదిరి పీడకల పొయ్యిపై పరమాన్నం వండడం, పూరి గుడిసెల ప్రజల అలంకరణలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు పూరి గుడిసెలను నిర్మించి పల్లెటూరి వాతావరణం పాఠశాలలో ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు, గాలిపటాలు, నృత్యాల పోటీలు నిర్వహించడంతో పండుగ వాతావరణం ఏర్పడింది. పల్లెటూరి బావి, పూరి గుడిసె, ఐండెడ్ల జోడి, కోడి పందెలను విద్యార్థులు అట్ట ముక్కలతో తయారు చేయడంతో అందరిని ఆకట్టుకుంది. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థులు సాంస్కృతిక వేషధారణతో నృత్యాలు ప్రదర్శించారు. విద్యార్థుల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. హరిదాసులు, గంగిరెద్దుల వేషధారణలో పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ సులోచన పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. సంక్రాంతి పండుగను మూడు రోజులు జరుపుకుంటారని, మొదటి రోజు భోగి, రెండవ రోజు సంక్రాంతి, మూడవ రోజు కనుమను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. కొత్త పంట దిగుబడి పశువుల పూజ, కుటుంబ సభ్యుల కలయిక సంప్రదాయ వంటకాలతో ఘనంగా జరుపుతారని తెలిపారు. సంక్రాంతి అంటే కొత్త వెలుగు అని, సూర్యుడు దక్షణాయణం నుండి ఉత్తరాయణంలోకి ప్రవేశిస్తాడని, మకర రాశిలో ప్రవేశించడం వల్ల, మకర సంక్రాంతి జరుపుకుంటామని తెలిపారు. ఈ పండుగ అందరి జీవితాల్లో నూతన కాంతులు తేవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ గురుకులాల ప్రభుత్వ కార్యదర్శితో ముగిసిన ఉద్యోగ సంఘాల భేటీ

**సమావేశంలో పాల్గొన్న టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఈ.టి.ఎల్.ఎ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సైదులు**

**ప్రధాన సమస్యలైన టైం టేబుల్ మార్పు, రాత్రి బస నుంచి మినహాయింపు లాంటి ప్రధాన సమస్యలపై చర్చ**

**విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యలపై సుదీర్ఘ చర్చ**

**సానుకూల స్పందనపట్ల బాసర జోన్ సంఘ నాయకుల హర్షం**



**ఖానాపూర్ జనవరి 9 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గురుకుల పాఠశాల/కళాశాలలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలపై చర్చించేందుకు ఆ సంస్థ కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఐఏఎస్ గారు వివిధ ఉద్యోగ సంఘాలతో మాసబ్ ట్యాంక్ లోని సంస్థ ప్రధాన శుక్రవారం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.ప్రస్తుత టైం టేబుల్ మార్పు, నైట్ స్టే డ్యూటీల నుండి ఉపాధ్యాయులకు మినహాయింపు, నైట్ స్టే డ్యూటీలకు ప్రత్యేకంగా వార్డెన్ లను లేదా నైట్ వాచ్మెన్ల నియామకం, సెలవు దినాలలో పనిచేసిన ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు లాంటి ఆర్థికేతర సమస్యలను త్వరలో పరిష్కరించే ప్రయత్నం చేస్తానని కార్యదర్శి గారు హామీ ఇచ్చారు.అన్ని క్యాడర్ల ఉద్యోగ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించటం, పెండింగ్ డిఎ ఎరియర్స్ విడుదల, పారిటీ స్కేల్స్ అమలు లాంటి ఆర్థిక విషయాలపై చర్చ జరిగింది. ఆర్థిక అంశాలకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీలైన త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తానని కార్యదర్శి గారు తెలిపారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రమోషన్లలో జరుగుతున్న అన్యాయాన్ని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఉద్యోగ ఉపాధ్యాయ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సైదులు గారు సంస్థ కార్యదర్శి గారి దృష్టికి తీసుకెళ్లారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ మరియు జూనియర్ లెక్చరర్ పోస్టుల పదోన్నతుల్లో 70% ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు, ప్రిన్సిపాల్ పదోన్నతులు మొత్తం ఇన్సర్వీస్ ఉపాధ్యాయులతో భర్తీ చేయాలని కోరడం జరిగింది. అన్ని పాఠశాలలో కామన్ స్టాఫింగ్ పాటర్న్ అమలు చేయటం, అదనపు హెల్త్ సూపర్వైజర్ల నియామకం, ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ ఉపాధ్యాయులకు పదోన్నతులు, ప్యారిటీ స్కేల్స్ అమలు చేయటం లాంటి దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ప్రధాన సమస్యలను ఓపికతో విన్న కార్యదర్శి గారు వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఐఏఎస్, జాయింట్ సెక్రెటరీ సక్రునాయక్, డిప్యూటీ సెక్రటరీ డి.శ్రీనివాస్, పిఎస్ శర్మ, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సైదులు, వివిధ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారని త్వరలో సమస్యలు తీర్చేందుకు ఉన్నతాధికారులు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ గురుకుల ఉపాధ్యాయుల పట్ల సానుకూలంగా స్పందించడం పట్ల బాసర జోన్ అధ్యక్షులు రాకేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఎం డి రఫిక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏనుగుల సంతోష్ రాష్ట్ర సహ కార్యదర్శి కే విశాల్ రావు జిల్లా నాయకులు మంత్రరాజం కృష్ణార్జున్ తదితరులు ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.



## విజేత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**ఖానాపూర్ జనవరి 9 (ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ పట్టణంలోని విజేత పాఠశాలలో ముందుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు సంక్రాంతిని కేవలం పండగగా మాత్రమే కాదని అది మన సంప్రదాయానికి నిదర్శనమని పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. భోగి మంటలు రంగవల్లులు డోలు బసవన్న అక్షయపాత్ర వంటి సాంప్రదాయ కార్యక్రమాలను ఏర్పాటు చేసి భావి తరానికి సంస్కృతిని పరిచయం చేశారు. సంప్రదాయ వస్త్రాలతో కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు నృత్యాలతో అలరించారు. ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున సంక్రాంతి సంబరాలను నిర్వహించి విద్యార్థులు మన సంస్కృతిని మర్చిపోకుండా చేయడం చాలా సంతోషంగా ఉందని పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. అనంతరం విద్యార్థులు భోగిమంటల వద్ద నృత్యాలు చేస్తూ పాటలు పాడారు. అంతకు ముందు విద్యార్థులు పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు ఇందులో పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంగన్వాడీ ఆయా యూనియన్ ఉపాధ్యక్షులుగా నేడురి విజయనిర్మల

**జిల్లా అధ్యక్షురాలు సంపూర్ణ వెల్లడి**



**ఖానాపూర్ జనవరి 9 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ ఆయా నిర్మల్ జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లాలోని బెల్లల్ సెక్టార్ కు చెందిన అంగన్వాడి టీచర్ నేడురి విజయనిర్మలను రాష్ట్రరాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షురాలు గుడిసె సంపూర్ణ ఒక ప్రకటన తెలిపారు గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న నిర్మల వివిధ ఆన్లైన్ పనులు ప్రభుత్వ కార్యక్రమాలను ఐసిడిఎస్ లో విజయవంతంగా సేవలను గుర్తించి రాష్ట్ర బాధ్యులుగా నియమించడం జరిగిందని సంపూర్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వరలక్ష్మి లీలారాణితదితరులు పాల్గొన్నారు లక్ష్మి శానాజ్ మంగ సావిత్రి సుకన్య భాగ్యరేఖ తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్కు అంతరాయం

**ఎ ఇ రాంసింగ్ వెల్లడి**

**ఖానాపూర్ జనవరి 9( ప్రజా జ్యోతి):** ఖానాపూర్ విద్యుత్ శాఖ ప్రతినెల రెండవ శనివారం మరమ్మతుల కోసం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల దాకా విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది ని ఖానాపూర్ కడెం మండలల అధికారి రాంసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు,అయితే 33/11 కేవీ ఎస్ ఎస్ ఖానాపూర్, సుర్జాపూర్, సబ్టేషన్ల అన్నీ విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఈ సబ్ స్టేషన్ పరిధిలో వచ్చే గ్రామాలన్నిటికీ విద్యుత్ సరఫరా ఉండదన్నారు 33కెవి ఖానాపూర్ ఫీడర్, విద్యుత్ లైన్లో ఆధునికరణ పనుల నేడు చేపట్టనున్నామని దీనికి విద్యుత్ వినియోగదారులు రైతులు విషయాన్ని గమనించి సంస్థకు సహకరించాలని విద్యుత్ అధికారి ఎం రాంసింగ్ కోరుతున్నారు

# నిర్మల్ ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష

**నిర్మల్, జనవరి 09 (ప్రజాజ్యోతి)** :నిర్మల్ జిల్లా శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్మల్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులందరితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు సైతం పెద్ద ఎత్తున నిర్మల్ ఉత్సవాల్లో పాల్గొనే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. నిర్మల్ జిల్లా చరిత్ర తెలియజెప్పేలా కార్యక్రమాలు ఏర్పాటుచేయాలన్నారు. ఈ నెల 19 నుంచి 23 వ తేదీ వరకు నిర్వహించబోయే నిర్మల్ ఉత్సవాల కార్యక్రమానికి ప్రోటోకాల్ పాటిస్తూ, ప్రజాప్రతినిధులను, ప్రముఖులను ఆహ్వానించాలని చెప్పారు. సంతకాల బోర్డు, సెల్ఫీ పాయింట్ లు ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్ ఇబ్బందులు తలెత్తకుండ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని



ఆదేశించారు. జిల్లా ప్రజల నుంచి స్వీకరించిన సూచనలను పరిశీలించారు. ఉత్సవాలకు వచ్చే సందర్శకుల సంఖ్యను ముందుగా అంచనా వేస్తూ, అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సిపిఓ జీవరత్నం, డిపిఓ శ్రీనివాస్, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఎంహెచ్ఓ రాజేందర్, అగ్నిమాపక అధికారి శివాజీ, ఉద్యానవన పంటల అధికారి రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా చైనా మాంజా, లక్కీలాటరీలు లేకుండా పటిష్టమైన చర్యలు

సంద ర్భంగా మైనర్ డ్రైవింగ్ జర గకుండా, లైసెన్స్ మేళా నిర్వ హిస్తూ, విద్యార్థులకు వ్యాసర చన పోటీలు, డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు, డ్రైవర్లకు అవ గాహన కార్యక్రమాలు, బైక్ ర్యా లీ, విద్యార్థులతో నడక ర్యాలీ లాంటివి నిర్వహించాలని సూ చించారు. ముఖ్యంగా నెలవారి నేరసమీక్ష సమావేశంలో రికా ర్డులను ఎప్పటికప్పుడు నవీక రిస్తూ నూతన సంవత్సరం నూ తన ఆలోచనలతో ప్రజలకు మరింత చేరువై పటిష్టమైన పో లీసు విధులను నిర్వర్తిస్తూ అ సాంఘిక కార్యకలాపాలు నిర్వ హించే వారిని ఉక్కు పాదంతో అణచివేయాలని సూచించా రు. ముఖ్యంగా గ్రామాలను సం దర్శిస్తూ ప్రజలకు చట్టాలపై, నేరాలపై, సైబర్ క్రైమ్ ఫై మ హిళల పట్ల జరుగు అఘాయి త్యాలపై, బాల్య వివాహాలు జ రగకుండా అవగాహన కల్పిం చాలన్నారు. ఎలాంటి సంద ర్భంలోనైనా డయల్ 100 కి స మాచారం అందించాలని తెలి పారు. రోడ్డు ప్రమాదాలపై రో డ్డు భద్రతా నియమాలు ట్రాఫిక్ నియమాలు పాటించేలా, గ్రా మ గ్రామాల సీసీటీవీ కెమెరా లు ఏర్పాటు చేసుకునే విధం గా నూతన సర్పంచులను ప్రో త్సహించాలన్నారు. పోలీసు యూనిఫామ్ ద్వారా పరువు, ప్రతిష్ట, కీర్తి లభిస్తాయని దాని ని సక్రమంగా ధరించాలని తెలి పారు. దాబా యజమానులచే సమావేశాలు ఏర్పాటు చేసి రో డ్డుపై పార్కింగ్ జరగకుండా దా బాలలో అసాంఘిక కార్యక లా పాలు జరగకుండా పర్యవేక్షం చాలన్నారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా గాం జాయి



మాదకద్రవ్యాలు పై అ వగాహన కల్పించాలన్నారు. రాత్రి సమయాలలో ప్రత్యేకం గా బీట్ నిర్వహిస్తూ దొంగతనా లను నేరాలను అరి కట్టాల న్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వీడీసీలు చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడకుండా చూడాలన్నారు. లాడ్జిలలో హోటలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని తెలిపా రు. గత నెల రోజులలో జిల్లా లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 50 మంది పోలీస్ అధికారు ల కు సిబ్బందికి ప్రత్యేకంగా ప్రశం సా పత్రాలను అందజేసి ప్రోత్స హించారు. దర్యాప్తులో నాణ్య త ప్రమాణాలను పాటించాల ని నేరస్తులకు శిక్షలు పడే విధం గా పరిశోధన కొనసాగించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల రి కార్డులను పరిశీలించి కేసుల వారిగా పూర్తి సమాచారాన్ని అ డిగి తెలుసుకున్నారు. ఈ కా ర్యక్రమంలో అదనపు ఎస్పీలు కాజల్ సింగ్ ఐపీఎస్, బి సు రేందర్ రావు, ఏఎస్పీ అడ్మిన్ పి మౌనిక ఐపీఎస్, శిక్షణ ఐపి ఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీ లు పోతారం శ్రీనివాస్, ఎల్ జీ వన్ రెడ్డి, సీఐలు, ఆర్ ఐ లు, ఎస్ ఐలు, డిసిఆర్బి, ఎన్ఐబి, సైబర్ క్రైమ్, ఐటి కోర్, ఫింగర్ ప్రింట్ రిజర్వేషన్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే**



**నిర్మల్, జనవరి 09 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వారి 2026 సంవత్సర నూతన క్యాలెండర్ ను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగారెడ్డి, జనరల్ సెక్రటరీ రమేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ లు మంగళరపు ప్రవీణ్ కుమార్, సత్యపాల్ రెడ్డి, ట్రేసరర్ గంగాసాగర్ రెడ్డి తో పాటు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## బేల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్ ఓ ప్లాంట్ ను ప్రారంభించిన కలెక్టర్

**ఆదిలాబాద్ టౌన్ జనవరి 9 (ప్రజా జ్యోతి):** బేల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతల సహాయంతో ఏర్పాటు చేసిన ఆర్ ఓ ప్లాంట్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్రీ రాజర్శి షా, ప్రధాన ఉపాధ్యాయులు మరియు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానఉపాధ్యాయులు కొమ్ము కృష్ణకుమార్ ఆరోగ్య పాఠశాల మరియు పాఠశాల యొక్క ప్రగతి నివేదికను జిల్లా కలెక్టర్ కు వివరించారు.పాఠశాలలో దాతలు అందించిన 3 లక్షల రూపాయలతో విద్యార్థుల కోసం మంచి నీటితో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది అని చెప్పారు.పాఠశాల అభివృద్ధి కోసం సహకరించిన మండలానికి చెందిన పలువురు దాతలను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్శి షా మాట్లాడుతూ ఆరోగ్య పాఠశాలను ముందుగా జిల్లాలో 130 పాఠశాలతో ప్రారంభించి ఇప్పుడు 250 పాఠశాలలో ఈ కార్యక్రమం నడుస్తుందన్నారు. ఆరోగ్య పాఠశాల ముఖ్య ఉద్దేశ్యం ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల ఆరోగ్య అలవాట్లు మార్చడం కోసమన్నారు.దింతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందన్నారు.పాఠశాల అభివృద్ధి కోసం ముందుకొచ్చినా దాతలకు ధన్యవాదాలు తెలిపారు.రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షల్లో బేల మండల ఉన్నత పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలో మొదటి స్థానం కైవసం చేసుకోవాలని కోరారు.

## ఎల్టా ఆంగ్ల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు

**అదిలాబాద్ టౌన్ జనవరి 9 ( ప్రజాజ్యోతి ) :** అదిలాబాద్ పట్టణంలో ఎల్టా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ వారు విద్యార్థుల్లో ఉన్న ఉపన్యాస కళను , భాష నైపుణ్యాల ను పరీక్షంచడానికి శుక్రవారం పోటీలు స్థానిక ప్రభుత్వ డైట్ కళాశాల లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా వరంగల్ కే.సత్యనారాయణ రెడ్డి , గౌరవ అధ్యక్షులు అడిషనల్ కలెక్టర్ మరియు జిల్లా విద్యా శాఖాధికారి యస్. రాజేశ్వర్ , ఇల్టా అధ్యక్షుడు బాలాజీ,ప్రధాన కార్యదర్శి యు.సంజీవ్ రావు, ఉపాధ్యక్షులు నీలం వెంకట్, ఏ . భూమన్న , ఆంగ్లోపాధ్యాయులు శంకర్ రెడ్డి, గంగా సింగ్, రవికుమర్,సురేష్ , సంతోష్ సవిత దేవి, నవీన తదితరులు పాల్గొన్నారు. రెండు జూనియర్ ఢ సీనియర్ పోటీల్లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు ఈ నెల 24 న హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి లో జరిగే పోటీలో పాల్గొంటారు.



# నకిలీ నెంబర్ ప్లేట్లు, నంబర్ ప్లేట్లు లేకుండా, నంబర్ ప్లేట్లు టాంపరింగ్ చేసి వాహనాలు నడుపుతున్న వా రిపై కఠిన చర్యలు

**ఇప్పటివరకు ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో ఏడు కేసు లు నమోదు**

**టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ముగ్గురు అరెస్ట్**

**నంబర్ ప్లేట్ లేకుండా వాహ నాలు నడిపిన నంబర్ ప్లేట్లు మార్చి వాహనాలు నడిపిన చట్టప్రకారం చర్యలు**

**నిబంధనలు ఉల్లంఘించిన వారి వాహనాలు కోర్టులో డి పాజిట్ చేయబడతాయి**

**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి**



ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 9, (ప్రజా జ్యోతి) : నిబంధనలు ఉల్లంఘించి వా హన నంబర్లు మారుస్తూ, నం బర్ ప్లేట్లు టాంపరింగ్ చేస్తూ, నకిలీ నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసి వాహనాల నడిపిన వారి పై చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పటి వరకు ఆదిలాబాద్ సబ్ డివి జ నల్ పరిధిలో ఏడు కేసులు న మోదు అయినట్లు అందులో నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. శు క్రవారం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఒక వాహనానికి రిజిస్ట్రేషన్ లేకుం డా ఫేక్ నెంబర్ ప్లేట్ తో తిరు గుతూ ఉన్నటువంటి యజ మానిని దానిని అమ్మిన వారిని నలుగురిపై కేసు నమోదు చేసి, ముగ్గురిని అరెస్ట్ చేయడం జరి గిందని తెలిపారు. ఎట్టి పరిస్థి తుల్లోనూ నకిలీ నంబర్ ప్లేట్ల ను వినియోగించిన వారిపై చ ర్యలు తప్పవని హెచ్చరించా రు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హె చ్చరించారు. నిబంధనలు ఉ ల్లంఘించిన వారి వాహనాల ను సీజ్ చేసి కోర్టులో డిపాజి చేయబడతాయని తెలిపారు.

# పదవ తరగతి ఫలితాల్లో జిల్లా టాప్ లో నిలవాలి



ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 9, (ప్రజా జ్యోతి): పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లా లో టాప్ లో నిలవాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం బేల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ని ర్వహించిన ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు.ముందుగా దాతల స హకారంతో నూతనంగా ఏర్పా టు చేసిన ఆర్.ఓ వాటర్ ప్లాం ట్‌ను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణ లో మొక్కను నాటారు. అనం తరం సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి న కార్యక్రమంలో కలెక్టర్ మా ట్లాడుతూ విద్యార్థుల ఆరో గ్యం పై ప్రత్యేక శ్రద్ధతో జిల్లాలో మొదట 130 పాఠశాలల్లో ప్రా రంభించిన 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమం, ప్రస్తుతం 250 పా ఠశాలల్లో విజయవంతంగా అ మలవుతోందని తెలిపారు. ప్ర భుత్వ పాఠశాలల్లో చదువుతు న్న విద్యార్థులలో ఆరోగ్యకర మైన అలవాట్లను పెంపొందిం చడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని, తద్వారా విద్యార్థు ల అనారోగ్య సమస్యలు తగ్గి, పాఠశాల హాజరు శాతం గణనీ యంగా పెరుగుతుందని పేర్కొ న్నారు. చదువుతో పాటు వి ద్యార్థులు క్రీడా రంగంలోనూ రాణించాలని, క్రీడా రంగంలో రాణించడం ద్వారా స్పోర్ట్స్ కో టలో ఉద్యగాలు సాధించ వ చ్చన్నారు. సిఎం కప్ క్రీడల్లో పాల్గొని విజేతలుగా నిలవాల ని ఆయన ఆకాంక్షించారు. రా బోయే పదవ తరగతి వార్షిక ప రీక్షల్లో బేల ఉన్నత పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించ డమే కాకుండా, జిల్లాలోనే మొ దటి స్థానాన్ని కైవసం చేసుకో వాలని ఉపాధ్యాయులకు, వి ద్యార్థులకు పిలుపునిచ్చారు. పా ఠశాల అభివృద్ధి కోసం దాత లు సుమారు 3 లక్షల రూపా యలు అందించారని, ఆ నిధు లతో విద్యార్థుల కోసం స్వచ్ఛ మైన తాగునీటి సౌకర్యంతో పా టు ఇతర అభివృద్ధి కార్యక్రమా లు చేపట్టడం అభినందనీయ మన్నారు. ఈ సందర్భంగా కలె క్టర్ దాతలను శాలువాలతో సన్మానించి, ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు పాఠశాలలో కిచెన్ షెడ్, ఆరో గ్య పాఠశాల కార్యక్రమాలపై గో డలపై పెయింటింగ్ లను కలెక్ట ర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, ప్రధానోపాధ్యాయులు కొమ్ము కృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ బృం దం, దాతలు, విద్యార్థులు పా ల్గొన్నారు.

# ఇచ్చోడ విజయ జిన్నింగ్ లో సిసిఐ ను మోసగించిన నింది తుల అరెస్ట్



ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 9,( ప్రజా జ్యోతి): గత డిసెంబర్ తేదీ 15 న ఇచ్చోడ విజయ జిన్నింగ్ లో పనిచేస్తున్న 7 మంది వ్యక్తులు ఎలాగైనా తక్కువ సమయం లో ఎక్కువ డబ్బులు సంపా దించాలని ఓ పథకం ప్రకారం సీసీఐని మోసగించాలని ఉద్దే శంతో ఒక లోడు గల ట్రాక్టర్ ని రెండుసార్లు తూకం చేసి ఒక రై తు సహాయంతో అతని అకౌం ట్లోకి డబ్బులు కొట్టించుకుని ప్రభుత్వ సంస్థ అయినటు వం టి సి సి ఐ ని మోగించారు. ప్రభుత్వ రంగ సంస్థల సీసీఐ నిమోహగించిన ఏడుగురు నిం దితులు కటకటాల పాలయ్యా రు. మూలే మారుతి, చెర్ల అరు ణ్ కుమార్, ఐద శివరాజ్, గోతి సునీల్, నవీన్ నీలేష్ వారికి సహకరించిన గోకుల నారాయ ణ వీరందరూ ఓ పథకం ప్రకా రం గత 15 ,16 డిసెంబర్ తేదీ లలో తూకం వేసిన లోడ్ ట్రాక్ట ర్ ను మళ్లీ తూకం వేసి దాదా పు 82 .6 క్వింటాళ్ల పత్తిని మో సగించి సీసీఐకి అమ్మినట్టు త ప్పుడు అమ్మకం జరిపి 6, 61, 626/- రూపాయలను వారు ఆర్జించి స్వార్థానికి వాడుకు న్నారు. ఈ వ్యక్తులలో నలుగు రు నిందితులు మూలే మారు తి, చెర్ల అరుణ్ కుమార్ ,ఐద శివరాజ్, రాథోడ్ నవీన్ లను శుక్రవారం రిమాండ్ కి తరలిం చడం జరిగిందని ఇచ్చోడ సిఐ బి రాజు ఒక ప్రకటనలో తెలి పారు



# సీఎంఆర్ఎఫ్ లోక్ ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నిర్మల్, జనవరి 09 (ప్రజాజ్యోతి): నిర్మల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల వారికి నిమ్స్ లో మెరుగైన చికిత్స కొరకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి రూ. ఏడు లక్షల సీఎంఆర్ఎఫ్ లోక్ లను అందజేశారు. సోన్ మండలం న్యూ వెల్మల్ గ్రామానికి చెందిన టేకులపల్లి ప్రవీణ్ తండ్రియైన నర్సయ్య కు అనారోగ్యం కారణంగా మెరుగైన చికిత్స నిమిత్తం రూ. నాలుగు లక్షల సీఎంఆర్ఎఫ్ లోక్ ను,లక్ష్మణచందా మండలం పీచర గ్రామానికి చెందిన దాబ నర్సవ్వ కు రూ. ఒక లక్ష ల సీఎంఆర్ఎఫ్ లోక్ ను, నిర్మల్ పట్టణానికి చెందిన సిరిపురం కేశవ్ కు రూ. రెండు లక్షల సీఎంఆర్ఎఫ్ లోక్ ను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సదరు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యూ వెల్మల్ సర్పంచ్ రాచకొండ సాగర్, మాజీ సర్పంచ్ అంకం శ్రీనివాస్, రాము, ప్రమోద్, సుధీర్, నవీన్, తో పాటు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన ప్రముఖులకు సన్మానం

**ఎంపీపీఎస్ అడెల్లి తండా పాఠశాల తరపున ఈ సన్మాన కార్యక్రమం**



నిర్మల్, జనవరి 09 (ప్రజాజ్యోతి): నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం అడెల్లి గ్రామశీలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అడెల్లి గ్రామ సర్పంచ్ గా విజయం సాధించిన శ్రీ దండు. సాయన్న, ఉప సర్పంచ్ జ్ఞానేశ్వర్, వార్డ్ మెంబర్ నీలాబాయి, అడెల్లి పంచాయతీ సెక్రెటరీ రజిత లకు ఎంపీపీఎస్ అడెల్లి తండా పాఠశాల తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుల, రాజేందర్,తానాజీ, రామేశ్వర్,రాజు, రామ్ నరేష్, బ్రహ్మ, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎల్లపూర్లో ఇందిరమ్మ చీరల పంపిని చేసిన సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి



ఖానాపూర్ జనవరి 9 (ప్రజా జ్యోతి) : ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలను సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి శుక్రవారం మహిళలకు అందజేశారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలను ఒక్కొక్కటిగా గ్రామాల్లో అమలుపరిచే విధంగా స్థానిక శాసనసభ్యులు భోజ్జు పటేల్ సహకారంతో కృషి చేస్తామన్నారు రానున్న రోజుల్లో పంచాయతీలో గల అన్ని సమస్యలు విద్య వైద్య విద్యుత్ తో పాటు నిరు పేదలతో పాటు యువతకు సంబంధించిన రుణ సదుపాయాలను అమలు చేయిస్తూ గ్రామాభివృద్ధికి సర్వదా కృషి చేస్తానని గ్రామంలో ఉన్న ప్రజలు ఎల్లవేళలా తమకు సహాయ సహకారాలు అందించాలని సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి కోరారు

## ఏ .పి.జెన్కో ఉన్నతాదికారులతో సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) సమావేశం

**మంచిర్యాల, 9, జనవరి ( ప్రజా జ్యోతి ):** అమరావతి, ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సి సి ఎల్ ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) మరియు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న,ఐ ఆర్‌టిఎస్, ఆంధ్ర ప్రదేశ్ జెన్కో ఉన్నతాధికారులతో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో, చీఫ్ సెక్రటరీ మరియు ఏ .పి. జెన్కో చైర్మన్ కె. విజయానంద్, ఐఏఎస్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి, ఐఏఎస్, డైరెక్టర్ అశోక్ రెడ్డి లు పాల్గొన్నారు. సమావేశంలో ఏ .పి. జెన్కో థర్మల్ పవర్ ప్లాంట్లకు సంబంధించిన 6.88 ఎం.టి.పి.ఏ దీర్ఘకాలిక ఇంధన సరఫరా ఒప్పందం (ఎఫ్ ఎస్ ఏ ) కొనసాగింపుపై చర్చ జరిగింది. అలాగే ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ నుంచి 1 ఎం.టి.పి.ఏ బొగ్గు స్వాపింగ్ అంశంపై చర్చ జరిగింది. ఏ .పి. జెన్కో కు మంచి నాణ్యత గల బొగ్గు సరఫరా కొనసాగించడంపై చర్చించారు. ఈ సందర్భంగా ఏ .పి. జెన్కో చైర్మన్, సుమారు 1500 కోట్ల బొగ్గు



బకాయిలను సింగరేణి కు చెల్లిస్తామని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి విడతగా 500 కోట్లను సంక్రాంతి పండుగ తర్వాత చెల్లిస్తామని అన్నారు.

# అన్యాక్రాంతమైన భూములు స్వాధీనం

**అసలైన లబ్ధిదారులకు పట్టాల పంపిణీ**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 9, (ప్రజా జ్యోతి):** పేదలు, గిరిజనులకుప్రభుత్వం కేటాయించిన భూముల ను అ క్రమంగా ఆక్రమించినా, తప్పు డు మార్గాల్లో రిజిస్ట్రేషన్ చేసు కున్నా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు.శుక్రవారం కలెక్టర్ క్యాం పు కార్యాలయంలో ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా ఇత రుల పేరిట అక్రమంగా బదిలీ అయిన భూములను స్వాధీ నం చేసుకుని, అసలైన లబ్ధిదా రులకు కలెక్టర్ పట్టాలు అంద జేశారు.ఆదిలాబాద్ రూరల్ మండలం అనుకుంట గ్రామా నికి చెందిన అడ్డురి రమణ బా యి (భర్త: అశోక్)కు ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం ద్వా రా సర్వే నంబర్ 83లో 1 ఎక రం 15 గుంటల భూమి కేటా యించగా, సదరు భూమిని మ రొక వ్యక్తి చట్టవ్యతిరేకంగా త న పేరిట పట్టా చేసుకున్నాడు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయి విచారణ చేపట్టిన అధికారులు అక్రమ పట్టాను రద్దు చేసి, తిరిగి అడ్డురి రమ ణ బాయి పేరిట పట్టా జారీ చేశారు. అలాగే సిరికొండ మం డలానికి చెందిన కుమరం జం గు బాపు (తండ్రి: సుంగు)కు చెందిన సర్వే నంబర్



57/నూ/1లోని 6 ఎకరాలు 18 గుంటల భూమిని పలువురు వ్యక్తులు మోసపూరితంగా తమ పేరిట పట్టా మార్చుకున్నారు. బాధి తుడి ఫిర్యాదు మేరకు భూ భా రతి చట్టం కింద అప్పీల్ విచా రణ చేపట్టి, అక్రమంగా పొంది న పట్టాలను రద్దు చేసి, తిరిగి కుమరం జంగు బాపుకు భూ మి పట్టా అందజేశారు. ఈ సం దర్భంగా లబ్ధిదారులు కలెక్టర్ కు, అధికారులకు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. ఈ సమస్య ల పరిష్కారంలో చొరవ చూపి న ఆర్డీఓ స్రవంతి, ఆదిలాబాద్ రూరల్, సిరికొండ తహశీల్దార్లు గోవింద్ నాయక్, తుకారాం ల ను జిల్లా కలెక్టర్ అభినందించా రు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆయా మండలాల తహశీల్దార్లు, లబ్ధి దారులు, రెవెన్యూ సిబ్బంది త దితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు నైపుణ్యం అవ సరం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 9, (ప్రజా జ్యోతి):** విద్యతో పాటు నైపుణ్యం కలి సినప్పుడే యువత జీవితంలో స్థిరత్వం, గౌరవం లభిస్తాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నా రు. శుక్రవారం తాంసి మండల కేంద్రంలో షిర్డీ సాయి సేవా సం స్థ, రామనంద తీర్థ గ్రామీణ ట్ర స్ట్ సహకారంతో ఏర్పాటు చేసి న వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రా న్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా



కలెక్టర్ మాట్లాడు తూ, నేటి పోటీ ప్రపంచంలో కే వలం డిగ్రీలు సరిపోవని, వాటి తో పాటు ప్రయోజనకరమైన నైపుణ్యాలు ఎంతో అవసరమ ని చెప్పారు. యువత భవిష్య త్తు అభివృద్ధికి నైపుణ్య శిక్షణ లు కీలకమని, ఇవి వారి కలల కు వేదికగా నిలుస్తాయని అ న్నారు.ఈ ప్రాంత యువత ఉ పాధి అవకాశాలను మెరుగు పరిచేలా శిక్షణలు అందించడం అభినందనీయమని అన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకొని స్వయం ఉ పాధిని పొందడంతో పాటు కు టుంబాలకు బలమైన ఆధారం గా నిలవాలని ఆయన ఆకాం క్షంచారు. ఈ కార్యక్రమంలో స్వామి రామనంద తీర్థ గ్రామీ ణాభివృద్ధి సంస్థ చైర్మన్ కిషోర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి, ఉప సర్పంచ్ గంగారెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు దెబ్బ డి అశోక్, గంగాధర్, రాజేష్, సారిక, అభ్యర్థులు, తదితరు లు పాల్గొన్నారు.



## ఉట్నూర్ లో ఘనంగా ప్రపంచ హిందీ దివస్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి ప్రసా ద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్ర పంచ హిందీ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రి న్సిపాల్ డా, సాయి ప్రసాద్ మాట్లాడుతూ హింది భాష విశి ష్టతపై వివరించారు. జాతీయ భాష హిందీ అని గుర్తుచేశారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరు హింది భాషను నేర్చు కోవాల న్నారు. హిందీ భాష పై పట్టు సాధించాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో డా.కాంచన, స్వామి, నర్సింగ్ రావు చంద్రశే ఖర్, రాజశేఖర్, రాహుల్ కళా శాల సిబ్బంది, విద్యార్థులు త దితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా సార్ మేడిని ఘ నంగా సన్మానించిన రాయిగూ డ గ్రామస్థులు



**సిరికొండ , జనవరి 9, (ప్రజా జ్యోతి):** జిల్లా సార్ మేడి తోడోసం అ మృత్ రావు ఏకగ్రీవంగా ఎన్ని కైన సందర్భంగా శుక్రవారం సి రికొండ మండలంలోని రాయి గూడ గ్రామస్తులు ఘనంగా స త్కరించారు. ముందుగా అ మృత్ రావ్ ని గ్రామంలోకి ఘ ణంగా స్వాగతించారు. అనం తరం శాలువాలతో సన్మానిం చారు. ఈ సందర్భంగా వారిఅబశ్రీశ్రీ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పేందుర్ లక్ష్మణ్ రావు, గ్రామ పటేల్ పంద్రం హన్మంత్ రావు, దేవరి శ్రీకాంత్, మహాజన్ మ దన్, సార్ మేడి పంద్రం అమృ త్ రావు, పేందుర్ జంగుబాపు తుడుందెబ్బ మండల అధ్య క్షలు కుంరం యాదవరావు, విద్యార్థి సంఘం అధ్యక్షలు పెందుర్ మహేందర్, దేవుజి, గ్రామస్తులు తదితరులు పా ల్గొన్నారు.ద

# రైతుకు న్యాయం

**భూమి కోల్పోయిన రైతుకు భూ భారతి చట్టం తో వాపస్**

**సిరికొండ, జనవరి 9, (ప్రజా జ్యోతి):** రైతుకు న్యాయం జరిగింది. గతంలో అధికారుల తప్పిదం వల్ల తన భూమి ఇతరులకు మార్పిడి జరిగింది. దీంతో కొత్త గా వచ్చిన భూ భారతి చట్టం కింద ఆ రైతు కలేక్టర్ కు అప్పీ లు చేసుకున్నారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా భూ భారతి చట్టం కింద అప్పీల్ విచారణ నిర్వ హించి అక్రమంగా ఇతరుల పె రిట బదిలీ అయిన భూముల ను రద్దు చేసి అసలైన లబ్ధి దా రులకు పట్టాలు అంద జేశారు. సిరికొండ మండలం కోసు పటే ల్ గూడకు చెందిన కుమరం జంగుబాపు భూముల పై అక్ర మంగా ఇతరులకు పట్టాలు జారీ చేశారు. ఈ ప్రక్రియలో చొ రవ చూపిన ఆర్డీఓ స్రవంతి, సిరికొండ తహశీల్దార్ తుకా రాం లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా అభినందించారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ శ్యా మలాదేవి, అధికారులు లబ్ధి దారులు ఉన్నారు.

## పలు గ్రామపంచాయతీలను ఆకస్మికంగా తనిఖీలు చేసిన ఎంపీ ఓ

**జైపూర్: జనవరి 9 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండలంలోని ఇందారం, రామారావుపేట గ్రామపంచాయతీలను మండల పంచాయతీ అధికారి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు,(ఆప్ ఇన్స్పెక్షన్)లో భాగంగా ఎంపీ ఓ శ్రీపతి బాపూరావు శుక్రవారం గ్రామాల్లో కొనసాగుతున్న పారిశుధ్య పనులు, నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్, స్మశానవాటికలను పరిశీలించారు. సెగ్రిగేషన్ షెడ్లో వర్మీ కంపోస్ట్ ఎరువును తయారు చేయించి, తయారైన ఎరువును విక్రయించి వచ్చిన మొత్తాన్ని ట్రెజరీ ద్వారా గ్రామపంచాయతీ సాధారణ నిధికి జమ చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఓవర్హెడ్ సర్వీస్ రిజర్వాయర్ ( ఓ హెచ్ ఎస్ ఆర్) ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రపరచాలని, నిత్యం క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. పంచాయతీకి సంబంధించిన అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని, ఇంటి పన్ను వసూలును వేగవంతం చేసి ఈ నెలాఖరు నాటికి 100 శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని, వసూలైన మొత్తాలకు సంబంధించి రశీదులను ఆన్లైన్లో



నమోదు చేయాలని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కూడా పరిశీలించిన ఎంపీడీవో, మంజూరైన ఇండ్లను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ ఎంపీఓతో పాటు ఇందారం గ్రామ సర్పంచ్ ఫయాజ్, పంచాయతీ కార్యదర్శులు ఏ. సుమన్,రజిత,తదితర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏంసీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు
- కార్మికుల రిలే నిరాహార దీక్షకు బిఎస్పీ పార్టీ మద్దతు

**మంచిర్యాల, 9, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల పట్టణం ఎసిసి ప్రాంతంలో ఏంసీసీ కార్మికులు చేస్తున్న నిరవధిక రిలే నిరాహార దీక్షకు మద్దతుగా బహుజన్ సమాజ్ (బిఎస్పి) పార్టీ నాయకులు శుక్రవారం సంపూర్ణ మద్దతు తెలిపారు . నిరవధిక రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు వెళ్లి వారు సంఘీభావం తెలిపారు . ఈ సందర్భంగా నాయకులు మల్లుతూ,కార్మికుల డిమాండ్లను త్వరగా పరిష్కరించాలని, ఒక్కో కుటుంబానికి 50 లక్షలు నష్ట పరిహారం , అదేవిధంగా రెండు గుంటల భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఈ నిరాహార దీక్షకు మద్దతుగా పలికిన వారిలో బీఎస్పీ పార్టీ జోనల్ కన్వీనర్ సదాశి రవీందర్ , మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, మంచిర్యాల బిఎస్పీ పార్టీ ఇంచార్జ్ జిల్లా నాగుల కిరణ్ బాబు, బీఎస్పీ పార్టీ జిల్లా ఇంచార్జ్ దాగం శ్రీనివాస్, మడిపల్లి రాములు, జిల్లా టౌన్ నాయకులు, జిల్లా టౌన్ నాయకులు చలపల్లి తిరుపతి, జిల్లా టౌన్ నాయకులు పులికోట లింగయ్య, జిల్లా టౌన్ నాయకులు రమేష్ బాబు లు ఉన్నారు .



అయిదవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష.... కాగా తమ సమస్యల పరిష్కారం కోసం ఎంసీసీ కంపెనీ కార్మికులు తమ రిలే నిరాహార దీక్షను ఇంకా కొనసాగిస్తున్నారు .ఈ దీక్ష శుక్రవారం నాటికి నాలుగవ రోజుకు చేరుకున్నది . షరా మామూలు లాగే కార్మికులు ప్లే కార్డు లు పట్టుకుని తమను, తమ కుటుంబాలను ఆదుకోవాలని, తమకు న్యాయం చేయాలని ప్రతి కార్మికునికి 50 లక్షల రూపాయల నష్ట పరిహారం, రెండు గుంటల భూమి అందించాలని నినాదాలు చేశారు.

## విద్యార్థినులు సోషల్ మీడియాను బాధ్యతతో వినియోగించాలని

- భీమారం ఎస్.ఐ. శ్వేత

**మంచిర్యాల, 9, జనవరి ( ప్రజా జ్యోతి ):** విద్యార్థినులు సోషల్ మీడియాను బాధ్యతతో వినియోగించాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు వెంటనే తెలియజేయాలని భీమారం ఎస్.ఐ. శ్వేత సూచించారు. సంక్రాంతి సెలవుల నేపథ్యంలో భీమారం కేజీబీవీ పాఠశాలలో అవగాహన కార్యక్రమం ను శుక్రవారం నిర్వహించారు . సంక్రాంతి సెలవుల సందర్భంగా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలనే ఉద్దేశంతో భీమారం కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులతో భీమారం ఎస్.ఐ. శ్వేత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది .ఈ సందర్భంగా ఎస్.ఐ. శ్వేత మాట్లాడుతూ, అలాగే విద్యార్థులు జీవితంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఆత్మహత్య వంటి ఆలోచనలు చేయకుండా ధైర్యంగా ముందుకు సాగాలని,విద్యే భవిష్యత్తుకు పునాది అని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు సైబర్ మోసాలు, ఓటీపీ మోసాలు, ఏపీకే ఫైళ్ల వల్ల కలిగే ప్రమాదాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం,పిల్లలపై వేధింపులు, ఆత్మహత్య ఆలోచనలు,అలాగే విద్య ప్రాధాన్యత వంటి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో వచ్చే తెలియని లింకులు లేదా ఏపీకే ఫైళ్లను డౌన్లోడ్ చేయవద్దని,ఎవరికీ ఓటీపీ వివరాలు ఇవ్వకూడదని , సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్లైన్ నంబర్కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.



## శ్యామ్ నాయక్ను శాలువాతో సన్మానించిన ఖమన గ్రామ ఉప సర్పంచ్

**ఆసిఫాబాద్, టౌన్ జనవరి 9 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి శ్యామ్ నాయక్ అన్న గారిని ఖమన గ్రామ ఉప సర్పంచ్ లోబడే లాహుకుమార్ శాలువాతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లోబడే లాహుకుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ విధానాలను గ్రామస్థాయిలో అమలు చేయడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. ఖమన గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ తరపున తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. అలాగే ఖమన గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొని శ్యామ్ నాయక్కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఖమన గ్రామ అభివృద్ధిపై నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు



## త్రీఫేస్ విద్యుత్ లైన్కు అటవీ అనుమతులు కోరిన రాథోడ్ రమేష్

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 9 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా అటవీశాఖ అధికారి (డీఎఫ్వో) నీరజ్ కుమార్ టిబ్రివాల్, ఐఎఫ్ఎస్ను శుక్రవారం జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కెరమెరి మండలం పెద్ద కరంజీవాడ గ్రామం నుంచి శంకర్లోద్ మీదుగా పరండోలి, ముఖదంగుడా, మహారాజ్‌గూడ గ్రామాలకు త్రీఫేస్ విద్యుత్ లైన్ వేసేందుకు విద్యుత్ శాఖకు అవసరమైన అటవీశాఖ అనుమతులు మంజూరు చేయాలని డీఎఫ్వోను కోరారు. అలాగే శంకర్లోద్ అటవీ ప్రాంతంలో కొలువుదీరిగిన ఆదివాసుల ఆరాధ్య దైవం కపిలదేవి గుహ వద్ద భక్తులు, పూజారుల సౌకర్యార్థం విశ్రాంతి గది నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనికి డీఎఫ్వో నీరజ్ కుమార్ టిబ్రివాల్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## ఎస్సైలకు ఘన సన్మానం

**రామకృష్ణాపూర్, జనవరి 9 (ప్రజా జ్యోతి):** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఎల్ భూమేష్,గతంలో సేవలందించి ప్రస్తుతం రామగుండం సీసీఆర్బీకి బదిలీ అయిన ఎస్సై జి రాజశేఖర్ లను రామకృష్ణాపూర్ పోలీస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్సై రాజశేఖర్ శాంతి భద్రతల పరిరక్షణలో అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారని ప్రశంసించారు. నూతన ఎస్సై భూమేష్ కు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజలకు అందుబాటులో ఉండి బాధితులకు సత్వర న్యాయం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా ఏ నే పాఠశాల దహెగాం 25వ, వా ర్షికోత్సవ వేడుకలు...

**చింతల మానేపల్లి :జనవరి 09.(ప్రజాజ్యోతి).. ప్రతినిధి:** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలంలోని ఏనే మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 25వ వార్షికోత్సవం (రజతోత్సవం) వేడుకలు పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం వేడుకల్లో భాగంగా పాఠశాల అభివృద్ధికి దాతలు అందించిన పలు వస్తువులను మండల విద్యాధికారి ( చెరుకుపల్లి శ్రీనివాస్,కాంప్లెక్స్ హెచ్ఎం పి.వి. కిషన్ రావు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఉపాధ్యాయుడి ఆశయాన్ని చాటిన కాంప్లెక్స్ హెచ్ఎం... ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం కిషన్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు కృష్ణమూర్తిలోని సేవా దృక్పథాన్ని కొనియాడారు. "కృష్ణమూర్తి తన బాల్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పుడు, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు వేసుకునే టై, బెల్ట్, స్పోర్ట్స్ డ్రెస్ వంటి వేషధారణను చూసి కొంత న్యూనతా భావానికి గురయ్యాడని చెప్పి . ఆనాడు ఆయన అనుభవించిన ఆ వేదనను నేటి విద్యార్థులు అనుభవించకూడదని, ప్రభుత్వ పాఠశాల పిల్లలు కూడా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఆత్మవిశ్వాసంతో ఉండాలని కృష్ణమూర్తి సంకల్పించారు. అందుకే వారి తల్లిదండ్రులపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా, తన కుటుంబ సభ్యులు, మిత్రుల సహకారంతో విద్యార్థులకు వీటిని అందజేయడం నిజంగా గొప్ప విషయం" అని కిషన్ రావు భావోద్వేగంతో ప్రశంసించారు.

**దాతల ఉదారత - ఘన సత్కారం:**

కృష్ణమూర్తి అన్నయ్య కుందేటి తిరుపతి విద్యార్థులకు ఐడి కార్డులు, టైలను అందజేసి తన తమ్ముడి వృత్తి పట్ల ఉన్న



గౌరవాన్ని చాటుకున్నారు. అలాగే కృష్ణమూర్తి మిత్రులు నామని రాము - లక్ష్మణ్ విద్యార్థులకు కుర్చీలను, జక్కులపల్లి సర్పంచ్ మేడి శైలజ భీమేష్ సౌండ్ సిస్టమ్‌ను, బొలిశెట్టి రాకేష్ పాఠశాల అభివృద్ధికి రూ. 5000/- విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలకు, ఎంఈఓ శ్రీనివాస్ , కాంప్లెక్స్ హెచ్ఎం కిషన్ రావు , గ్రామ సర్పంచ్ మానేపల్లి పెంటయ్య కు,ఉప సర్పంచ్ అనల రాజుకు పాఠశాల తరపున శాలువాలతో ఘనంగా చిరు సత్కారం చేశారు.

**ప్రశంసల జల్లు:**

ప్రధాన ఉపాధ్యాయురాలు అంకం కళ్యాణి మాట్లాడుతూ.. కృష్ణమూర్తి చొరవను, వారి అన్నయ్య తిరుపతి, ఉదారతను అభినందించారు. అనంతరం ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ఈ విజయానికి ప్రధాన ఉపాధ్యాయురాలు అంకం కళ్యాణి ప్రోత్సాహం, ఆమె ఇచ్చే స్వేచ్ఛ వల్లే తన కుటుంబ సభ్యులు, మిత్రులు సాయం చేయడానికి ముందుకు వచ్చారని కృతజ్ఞతలు తెలిపారు.

# అర్చక ఉద్యోగులందరికీ ఒకే శాఖ ఒకే వేతనం అమలు చేయాలి

**-తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ**

**జేఏసీ అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ**

**-- రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డి.వి.ఆర్. శర్మ**

**దండేపల్లి, జనవరి 9(ప్రజాజ్యోతి):** గ్రాంట్ ఇన్ ఎయిడ్, రెగ్యులరైజేషన్, పెన్షన్, ఆరోగ్య భద్రత తదితర డిమాండ్లపై తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్రంలోని దేవాదాయ శాఖ పరిధిలో పనిచేస్తున్న అర్చక ఉద్యోగులందరికీ ఒకే శాఖ -- ఒకే వేతనం విధానాన్ని తక్షణమే అమలు చేయాలని జేఏసీ అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ, రాష్ట్ర కన్వీనర్ డి.వి.ఆర్. శర్మ కోరారు. తెలంగాణ అన్నవరంగా ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉద్యోగ సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ, జీవో నెం.577 ప్రకారం అర్హత కలిగిన 5625 మంది అర్చక ఉద్యోగులకు గ్రాంట్ ఇన్ ఎయిడ్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కేవలం 2622 మందికే ఈ సౌకర్యం అందుతుండగా, సాంకేతిక కారణాలు చూపుతూ మిగిలిన 3000 మందికి పైగా సిబ్బందిని విస్మరించడం అన్యాయమని పేర్కొన్నారు. దేవాలయాల్లో రెండేళ్లు పూర్తి చేసుకున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, తాత్కాలిక, దినసరి వేతన ఉద్యోగులను మానవీయ దృక్పథంతో రెగ్యులరైజ్ చేయాలని కోరారు. కొందరు అర్చకులు నెలకు రూ.5000 కూడా పొందలేని దుస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాదాయ శాఖలో అధికారులు ప్రభుత్వ ఖజానా ద్వారా వేతనాలు, పెన్షన్లు పొందుతుండగా, అదే శాఖలో ఆలయ నిర్వహణ బాధ్యతలు నిర్వర్తించే అర్చకులకు ఈ సౌకర్యం లేకపోవడం వివక్షకు నిదర్శనమని తెలిపారు. చట్టంలో అవసరమైన సవరణలు చేసి, అర్చక ఉద్యోగులందరికీ ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. దైవసేవలో సుదీర్ఘకాలం పనిచేసి పదవీ విరమణ చేసిన అర్చకులకు పెన్షన్ సౌకర్యం, విధుల్లో



ప్రమాదవశాత్తు మరణించిన లేదా అనారోగ్యానికి గురైన సిబ్బంది కుటుంబాలకు బీమా పథకం ప్రవేశపెట్టాలని కోరారు. అలాగే అర్చక ఉద్యోగులు, వారి కుటుంబాలకు నగదు రహిత వైద్యం కోసం హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్స్, సరెండర్ లీవ్స్ మంజూరు చేయాలని, కారుణ్య నియామకంగా వచ్చిన ఉద్యోగులకు కూడా గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా వేతనాలు అందించాలని, దేవాదాయ శాఖలో ఔట్ సోర్సింగ్ మరియు సూపరిన్యూమరీ వ్యవస్థలను రద్దు చేయాలని తీర్మానించారు. ఈ సమావేశం హెచ్చరిక కాదని, వేలాది అర్చక కుటుంబాల ఆకలి కేకల ప్రతిధ్వని మాత్రమేనని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మెన్ గంగు ఉపేంద్ర శర్మ, కన్వీనర్ డి.వి.ఆర్. శర్మ, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా దేవాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సముద్రాల రమణరావు, ముఖ్య అర్చకులు జి. రఘుస్వామి, దేవస్థాన సూపరింటెండెంట్ బి. శ్రీనివాస్, అర్చకులు సంపత్, నరహరి శర్మ, కృష్ణ, అంజన్న, కె.వి. సత్యనారాయణతో పాటు పలు జిల్లాల అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధే లక్ష్యంగా అగర్వాడ పంచాయతీ పాలన

**ప్రతి వార్డులో సమస్యల పరిష్కారమే ధ్యేయం**

**కెరమేరి, జనవరి 9 (ప్రజాజ్యోతి):** కెరమేరి మండల కేంద్రంలోని అగర్వాడ గ్రామపంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పన దిశగా అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా నూతన సర్పంచ్ వాడ్గురే రోజు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. గ్రామపంచాయతీ పరిధిలో విధిదీపాలను కొత్తగా ఏర్పాటు చేయడం ద్వారా గ్రామంలో వెలుగులు నింపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే గ్రామపంచాయతీ ప్రధాన ధ్యేయమని ఆమె పేర్కొన్నారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని, తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వివరించారు. ప్రజలు ఇచ్చిన నమ్మకానికి తగిన విధంగా పని చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఏ సమస్య ఎదురైనా పంచాయతీ వెంటనే స్పందించేలా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని, అందరికీ సమాన న్యాయం అందిస్తామని సర్పంచ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్--2026లో భాగంగా సర్వేలు

**19 నుంచి 25 వరకు అటవీ శాఖ ట్రైల్స్ సర్వే**

**డీఎఫ్ఓ నీరజ్ కుమార్ తిబ్రేవాల్**

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 9 ప్రజా జ్యోతి:** ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్--2026లో భాగంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఈ నెల 19వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ట్రైల్స్ మరియు లైన్ ట్రాన్సెక్ట్ సర్వేలు నిర్వహించనున్నట్లు అటవీ శాఖ తెలిపింది. జిల్లా అటవీ అధికారి శ్రీ నీరజ్ కుమార్ తిబ్రేవాల్, ఐఎఫ్ఎస్ గారి మార్గదర్శకత్వంలో ఈ సర్వేలు చేపట్టనున్నారు. ప్రతిరోజూ ఉదయం 6.30 గంటల నుంచి 9.30 గంటల వరకు, అలాగే సాయంత్రం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు లోకల్ వాలంటీర్ల సహకారంతో సర్వేలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పులులు, చిరుతలు, ఇతర మాంసాహారి జంతువులు, మెగా హెర్బివోర్స్ జాడలు, ఇతర శాకాహార జంతువుల గణనతో పాటు చెట్లు, గడ్డి జాతుల వివరాలను ఎం-స్ట్రైప్స్ (వీ-గాతీ స్ట్రైప్స్) యాప్ ద్వారా నమోదు చేయనున్నారు. సర్వేలో పాల్గొనే వాలంటీర్లకు అటవీ శాఖ ఆధ్వర్యంలో లంచ్, డిన్నర్ సౌకర్యాలు కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే సర్వేలో పాల్గొన్న అభ్యర్థులకు అటవీ శాఖ తరపున ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.



# రెండో రోజు సింగరేణిలో ప్రత్యేక వైద్యుల నియామకానికి ఇంటర్వ్యూల నిర్వహణ

**12 స్పెషలిస్ట్ పోస్టుల కోసం హాజరైన 61 మంది అభ్యర్థులు**

**డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు సారథ్యంలో ఇంటర్వ్యూల నిర్వహణ**

**రెండు రోజుల్లో మొత్తం 32 పోస్టుల ఎంపిక కోసం హాజరైన 135 మంది అభ్యర్థులు**



**మంచిర్యాల, 9, జనవరి ( ప్రజా జ్యోతి ):** లరాష్ట్ర ప్రఅబశ్రీశ్రీభుత్వ ఆదేశం మేరఅబశ్రీశ్రీకు సింగరేణి సంస్థలోని వివిధ ఏరియా ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకానికి శుక్రవారం రెండో రోజు కూడా ఇంటర్వ్యూ ప్రక్రియ కొనసాగింది. డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు సారథ్యంలో ప్రభుత్వ వైద్య నిపుణులు ఇంటర్వ్యూ ప్యానల్ గా పకడ్బందీగా ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. రెండవ రోజున 7 అనస్థీటిస్ట్ పోస్టులు, 1 పాథలజీ, 1 సైకియాట్రిస్ట్ పోస్టులతో పాటు 3 హెల్త్ ఆఫీసర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా మొత్తం 61 మంది అభ్యర్థులు హాజరయ్యారు. రెండు రోజుల్లో కలిపి 32 స్పెషలిస్ట్ డాక్టర్ల ఎంపికఅబశ్రీశ్రీ కోసం మొత్తం 135 మంది యువ వైద్య నిపుణులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. నియామక ప్రక్రియ అనంతరం త్వరలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఏరియా హాస్పిటల్ లఅబశ్రీశ్రీలో వైద్య నిపుణులను కేటాయించ డం జరుగుతుంద ని వైద్యశాఖ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరపున జనరల్ మేనేజర్ పర్సనల్ (ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్మెంట్ అండ్ రిక్రూట్ మెంట్ సెల్) మురళీధర్ రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, డాక్టఅబశ్రీశ్రీర్ సునీల పాల్గొన్నారు.

# ధర్మ కర్తల మండలి కమిటీ చైర్మన్,సభ్యుల బాధ్యత స్వీకరణ



**ఆసిఫాబాద్, జనవరి 09 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం రంగాపూర్ గ్రామంలో కొలువైఉన్న శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయమునకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు నియమించిన ధర్మ కర్తల మండలి కమిటీ చైర్మన్,సభ్యులు వారు ఈరోజు బాధ్యతలను స్వీకరించినారు. మాఘ పౌర్ణిమ సందర్భంగా నిర్వహించబడు జాతర మహోత్సవములు సందర్భంగా దేవస్థానమునకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థము అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయుటకు సభ్యులందరూ కలిసి చర్చించి,కార్యాచరణను రూపొందించుకొని రేపటినుండి జాతర పనులను ప్రారంభించుటకు సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించినారు. దేవాలయ కమిటీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అజ్మీర శ్యామ్ నాయక్,ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఇరుకుల మంగ, వైస్ చైర్మన్ గాజుల రవీందర్, మరియు ఆత్మ కమిటీ చైర్మన్ గడ్డల సత్తయ్య ,ఆర్టిఏ మెంబర్ రమేష్, గంగాపూర్ గ్రామ సర్పంచ్ వెంకటేశం చారి, ఉప సర్పంచ్ ఇస్తారీ, దేవస్థానం ధర్మ కర్తల మండలి చైర్మన్ లెండుగురే జయరాం,సభ్యులు మాజీ సర్పంచ్ లెండుగురే గంటుమెర, దుప్పనాయక్,అడపా విమల, వనమాల స్వప్న, మోడెం రాజా గౌడ్, దుర్గం అన్నజీ, లోక లక్ష్మణ్, తణుకు మురళి, బొంగు నర్సింగరావు,తులసిరామ్ , గంగయ్య సమక్షంలో దేవాలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు బాధ్యతలను స్వీకరించారు. వివిధ గ్రామ సర్పంచులు మండల ప్రజా ప్రతినిధులు గంగాపూర్ రెబ్బెన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, దుర్గం సోమయ్య, మోడెం సుదర్శన్ గౌడ్, చిరంజీవి గౌడ్, గూగులోత్ రవినాయక్,చెన్న సోమశేఖర్, జక్కయ్య, నిజాం, మడ్డి శ్రీనివాస్ గౌడ్, కేసరి కిషన్ గౌడ్, సురేందర్ రాజు,ఆలయ ఈఓ వేణుగోపాల్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సామాజిక సంస్కర్త ఫాతిమా షేక్ 195వ జయంతి

**వాంకిడి,జనవరి 09(ప్రజాజ్యోతి ):** ప్రముఖ సామాజిక సంస్కర్త ఫాతిమా షేక్ 195వ జయంతిని వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఒక ప్రముఖ భారతీయ విద్యావేత్త మరియు సామాజిక సంస్కర్త అని,ఆమె భారతదేశపు మొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలిగా పరిగణించబడుతుందని అన్నారు.. ఫాతిమా షేక్ జ్యోతిరావ్ పూలే మరియు సావిత్రిబాయి పూలేలతో కలిసి పనిచేసింది, వారి పాఠశాలల్లో బోధించింది మరియు అణగారిన వర్గాలకు విద్యను అందించడంలో కీలక పాత్ర పోషించిందని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. ఫాతిమా షేక్ 1831లో మహారాష్ట్రలో జన్మించింది. ఆమె సోదరుడు ఉస్మాన్ షేక్, జ్యోతిరావ్ మరియు సావిత్రిబాయి పూలేలకు ఆశ్రయం ఇచ్చాడు, వారు కుల వివక్ష కారణంగా తమ ఇంటిని విడిచిపెట్టవలసి వచ్చింది. ఫాతిమా షేక్



సావిత్రిబాయి పూలేతో కలిసి పనిచేసింది మరియు అణగారిన వర్గాలకు విద్యను అందించడంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. ఐఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, అంబేద్కర్ సంఘం ఉపా ధ్యక్షుడు దుర్గం సునీల్, కార్యదర్శి రోషన్ ఉప్రే, సమాజ అధ్యక్షులు శ్యామరావు లహుజీ దర్గే, రాజేశ్వర్ ఉప్రే, ఉపాసకులు పాండుజీ జాడే,నాయకులు దుర్గం మనోజ్,బల్వంత్ ఉప్రే, ఇంద్రజిత్ , స్వాగత్,



# సర్పంచ్ ఉప సర్పంచ్ చేతుల మీదుగా టీకాల ప్రారంభం

**రైతులకు ఉపయోగకరమైన పశువైద్య సేవలు**

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 9 ప్రజా జ్యోతి:** వాంకిడి మండల కేంద్రంలోని ఖమన గ్రామపంచాయతీలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు చర్మ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పశువైద్య అధికారి డాక్టర్ శరణ్య ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సునీత, ఉప సర్పంచ్ లోబడే లహుకుమార్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. గొర్రెలు, మేకల ఆరోగ్య పరిరక్షణలో చర్మ వ్యాధి నివారణ టీకాలు ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్, లాలజి పాల్గొని గొర్రెలు, మేకలకు టీకాలు వేశారు. అలాగే గ్రామస్తులు ప్రవీణ్, నానేష్, శంకర్, రాహుల్, గోపాల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# సీఐటీయూ 17వ రాష్ట్ర మహాసభ వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ



**రామకృష్ణాపూర్, జనవరి 9 (ప్రజా జ్యోతి):** మందమర్రిలో 17,18 తేదీల్లో జరగనున్న సీఐటీయూ 17వ రాష్ట్ర మహాసభల సందర్భంగా రామకృష్ణాపూర్ సివిల్ డిపార్ట్మెంట్, ఏరియా ఆసుపత్రిలో వాల్‌పోస్టర్లను సంఘం అధ్యక్షులు ఎస్. వెంకటస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల వల్ల కార్మికులకు కలిగే నష్టాలపై విస్తృత అవగాహన కల్పిస్తామని, కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపై పోరాటాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు. లేబర్ కోడ్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి ఓటీ మస్టర్ ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరారు.

# మిషన్ భగీరథ పైపుల వేలం పాట జరగలేదని స్పష్టం

**జైపూర్: జనవరి 9 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండలంలోని శివ్వారం గ్రామ పంచాయితీలో మిషన్ భగీరథ పైపుల అక్రమ వేలం పాట జరిగిందన్న ఆరోపణలపై శుక్రవారం మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణ విచారణ చేపట్టారు,ఈ విచారణ గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజల సమక్షంలో జరగగా, అధికారికంగా ఎలాంటి వేలం పాట జరగలేదని గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామ ప్రజలు స్పష్టంగా తెలియజేశారు. ఆరోపణలకు ఆధారాలు లేవని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్ డబ్ల్యూ ఎస్ డివిజనల్ ఇంజనీర్ విద్యాసాగర్, మండల పంచాయతీ అధికారి ఎంపీ ఓ శ్రీపతి బాపు రావు, ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ (క్యు సి)ప్రశాంత్,శివ్వారం గ్రామ సర్పంచ్ అంజన్ గౌడ్, పంచాయితీ కార్యదర్శి జి. ప్రవీణ్ పాల్గొన్నారు. గ్రామంలో మిషన్ భగీరథకు సంబంధించిన పనుల విషయంలో పారదర్శకతతోనే చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. నిరాధార వార్తలను ప్రచారం చేయవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించాలని గ్రామ ప్రజలకు సూచించారు.

# నూతన సర్పంచులకు ఘనంగా సన్మానము

**కెరమేరి, జనవరి ప్రజా జ్యోతి:** కెరమేరి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు నూతన సంవత్సర శు భాకాంక్షలతో పాటు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆత్రం కుసుం రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి మునీర్ అహ్మద్ పాల్గొని మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు అందరూ కలిసికట్టుగా పని చేసి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షమ పథకాలు పేద ప్రజలకు చేరేలా కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఆత్రం లక్ష్మణ్, ఆనంద్ రావ్, అనసూయ,కార్పెత విమలాబాయి, ఉప సర్పంచులు మొహర్లే రాందాస్, సుజాతతో పాటు మండల నాయకులు



ఎల్లప్ప తిరుపతి, బాబూరావు, విశ్వనాథ్, నాగేష్, శంకర్, మలి సంఘము మండల అధ్యక్షులు కొట్రంగే తిరుపతి, లింబరవ్, న్యాణేష్, ఉత్తం, శ్రీనివాష్, బుచ్చయ్య, దిలీప్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మందగూడ పంచాయతీలో వీధి దీపాల ఏర్పాటు

**తిర్యాణి, జనవరి 09: ప్రజా జ్యోతి:ద**తిర్యాణి మండలంలోని మందగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న చింతల మాదర గ్రామంలో శుక్రవారం వీధి దీపాలను గ్రామ సర్పంచ్ తుమ్మరం గోపాల్ స్వయంగా పర్యవేక్షించి ఏర్పాటు చేశారు ?ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తులకు రాత్రి వేళల్లో ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు, చీకటి కారణంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా తన దృష్టికి తీసుకురావాలని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాబురావు, సీడం జాలిన్, పంచాయతీ కార్యదర్శి సురేష్ గౌడ్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్యామ్ నాయక్ ఆధ్వర్యంలో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ పనులు ప్రారంభం

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 9 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మానియా మజీద్ కాలనీలో అభివృద్ధి పనులకు ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ శుక్రవారం కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీలో సైడ్ డ్రైనేజ్, సీసీ రోడ్డు కల్వర్టుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి దిశగా కృషి చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ, ఏఎంసీ వైస్ చైర్మన్ గాజుల రవీందర్, ఆత్మ చైర్మన్ గడ్డల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ నిజాం పాల్గొన్నారు. అలాగే ఏఎంసీ డైరెక్టర్లు గాజుల జక్కన్న, విశ్వనాథ్ మోర్లే, వెంకటేష్, అజ్మీరా చిన్నా, అర్షద్, బహదూర్, సఫాన్, కలీం, తాహెర్, అబ్బు, సాయి తదితరులతో పాటు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు

**రామకృష్ణాపూర్, జనవరి 9 (ప్రజా జ్యోతి):** రామకృష్ణాపూర్‌లో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా అమ్మవద్దని మందమర్రి సీఐ శశిధర్ హెచ్చరించారు. బీజోన్ సెంటర్, రాజీవ్ చౌక్ ప్రాంతాల్లో దుకాణాలు తనిఖీ చేసి యజమానులకు సూచనలు చేసారు. సంక్రాంతి పండగ సందర్భంగా యువకులు, పిల్లలు చైనా మాంజా వాడకూడదని, పండగను భద్రంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై భూమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు మంచిర్యాల ఏసిసి , మంచిర్యాల-టౌన్-2 లలో విద్యుత్ సరపరా ఉండదు

**మంచిర్యాల, 9, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల లోని ఏసిసి 33/11 కెవి సబ్ స్టేషన్ విద్యుత్ వినియోగదారులు గమనించాలని నేడు శనివారం ఉదయం 9 నుంఛి 11 గంటల వరకు ఏసిసి సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని కావున వినియోగదారులు సకరించాలని మంచిర్యాల-టౌన్-2 విద్యుత్ శాఖ ఎ.ఈ . పంథటి లక్ష్మణ్ శుక్రవారం తెలిపారు . అంతరాయం కలుగు ప్రాంతాలను వివరించారు .జాఫర్ నగర్,ఎచ్ టి సి -2 న్యూ వెంచర్,జన్మభూమి నగర్, ఇందిరా నగర్,ఇక్బాల్ అహ్మద్ నగర్, మార్కెట్ ఏరియా, హై టెక్ సిటీ, గ్రీన్ సిటీ, శ్రీనివాస గార్డెన్, అందాలమ్మ కాలనీ, మారుతి నగర్, ఓడరా కాలనీ, లక్ష్మ నగర్, గౌతమ్ నగర్, ఇస్లాం పుర, ఎం సిసి ఏరియా, రాళ్ల పేట్, గొల్ల వాడ, సావిత్రి నగర్, వికాస్ నగర్ ప్రాంతాలని తెలిపారు .ఈ ప్రాంతాలకు విద్యుత్ అంతరాయలు కలుగునని కావున వినియోగదారులు సకరించాలని కోరారు .

**నస్పూర్ సబ్ స్టేషన్ పరిధిలో కూడా .....**

శనివారం రోజున ఉదయం 9 గంటల నుంఛి 11 గంటవరకు నస్పూర్ సెక్షన్ లో 33/11 కేవి నస్పూర్ సబ్ స్టేషన్ , ఆర్కే 6 సబ్ స్టేషన్ లోలైన్ మరమ్మత్తుల కారణంగా రెండు సబ్ స్టేషన్ లో గల ఏరియాలో విద్యుత్ అంతరాయం ఉంటుంది మంచిర్యాల్ రూరల్ విద్యుత్ శాఖ ఏడిఈ , ఏఈ లు తెలిపారు .కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు .

# భూ బాధితుడి సమస్య గాలికొదిలేస్తున్నారా



**ఆసిఫాబాద్, జనవరి 09 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలానికి చెందిన భూ బాధితుడి దుర్గం తిరుపతి సమస్యను అ ది, కా ం ు లు గాలికొదిలేస్తున్నారా? అను భూ బాధితుడు దుర్గం తిరుపతి ఆరోపించారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు సమర్పించిన న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల వద్దకు పోతే చేస్తామంటూన్నారే తప్పితే చేస్తాలేరని బాధితుడు వాపోతున్నారు. న్యాయం చేసే అధికారులందరూ కారువయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు.కోర్టు వివాదంలో ఉన్న సర్వే నెం117లోని భూమిలో అక్రమ నిర్మాణం చేశారని ఆరోపించారు.దీనిపై ప్రభుత్వ ఆఫీసుల చుట్టుపక్కల, అధికారుల కాళ్ళవేళ్ళా పడ్డ కనికరించడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. కోర్టును ధిక్కరించి అక్రమ నిర్మాణ బిల్డింగ్ పర్మిషన్ ఇచ్చిన కార్యదర్శి, ఎంపివో పై చర్య తీసుకుని బిల్డింగ్ పర్మిషన్ రద్దు చేయాలని భూ బాధితుడు తిరుపతి కోరారు.దుర్గం బిఖ్య, ధావు పేరుపై వాంకిడి శివారు నందు సర్వే నెం117 విస్తీర్ణం 52ఐ60 ఫీట్ల పట్టా స్థలం అన్నారు.ఇట్టి స్థలాన్ని ఓ వ్యక్తి ఫోర్జరీ,నకిలీ వేలిముద్రలతో ఆక్రమించారని ఆరోపించారు.న్యాయం చేయాలని తిరగని రోజులూ, సంవత్సరాలు లేవని చెప్పారు. భూ బాధితుడి సమస్య మండలంలో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఎవరి తిరుపతి అంటూ పాత, కొత్తగా వచ్చిన అధికారులు తలలు పట్టుకున్నారని సమాచారం. భూ బాధిత వ్యక్తి తిరుపతి సమస్యను అడగగానే అధికారులు ఫోన్లు సైతం ఎత్తి పనులు ఉన్నాయని కట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కొత్తగా వచ్చిన ఎంపిడిఓ పాత అధికారిని అడిగి చెప్తానని మీడియా కు సమాధానం ఇవ్వగా, కార్యదర్శి మధ్యలోనే పొంతనలేని సమాధానం ఇవ్వడంతో భూ బాధితుడి సమస్య మార్గానికి గమనార్హం అని అనిపిస్తుంది. దీనిపై మరింత కథనాలతో భూ బాధితుడి సమస్య వెలుగులోకి రావాల్సి ఉంది.

# మల్లిఖార్జునుడు బుక్కయ్యాడు..

**చెన్నూరు జనవరి 09(ప్రజాజ్యోతి):** కాసుల కోసం కక్కుర్తి పడి తహసీల్దార్ చేసిన నిర్వాకంపై చెన్నూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. ప్రజావాణిలో పలుమార్లు పిర్యాదు చేసి విసిగిపోయి న్యాయం కోసం ఓ మహిళ కోర్టుకు ఎక్కగా ఆమెకు ఊరట లభించింది. ఆమె భర్త పేరున గల భూమిని దొడ్డిదారిన పట్టా మార్పు చేసిన తహసీల్దార్ పై ఇటీవలే చెన్నూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కాగా స్థానికంగా చర్చనీయాంశం అయింది. పట్టణ కేంద్రంలో గల సర్వే నెం 828లో గల 1ఎకరం 3గుంటల భూమిని పట్టణానికి చెందిన మానేం నారాయణ గత నలభై ఏళ్ల క్రితం కొనుగోలు చేసి ప్రస్తుతం సాగు చేస్తున్నప్పటికీ, ఇటీవలే స్థానిక తహసీల్దార్ తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి పేరున పట్టా మార్చడంతో ఆవేదన వ్యక్తం చేస్తూ నారాయణ భార్య మానేం లక్ష్మ పలుమార్లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో పిర్యాదు చేసింది. అయినా ఫలితం లేకపోవడంతో కోర్టును ఆశ్రయించినట్లు భాదితురాలు మానేం లక్ష్మ తెలిపింది.

### అసైండ్ భూములకు పట్టాలు

చెన్నూరు పట్టణ శివారులో గల సర్వే నెం 867, 869లో గల కోట్లాది రూపాయల విలువైన అసైండ్ భూములను పలువురు రియల్ వ్యాపారుల పేరున తహసీల్దార్ పట్టాలుగా మార్చారనే ఆరోపణలున్నాయి. రెండేళ్లలో పలువురు రియల్ వ్యాపారులతో తహసీల్దార్ సత్సంబంధాలు కలిగి ఉన్నాడని, అదే క్రమంలోనూ మానేం నారాయణకు చెందిన సర్వే నెం 828లో గల 1ఎకరం 3గుంటల స్థలాన్ని రియల్ వ్యాపారుల పేరున దొడ్డిదారిన పట్టా మార్పు చేశారని, ఈ వ్యవహారంలో రియల్ వ్యాపారుల నుండి అనేక మార్లు తహసీల్దార్ కు డిజిటల్ పేమెంట్లు సైతం జరిగినట్లు భాదితులు ఆరోపిస్తున్నారు.

### పిర్యాదులున్నా చర్యలు శూన్యం

అసైండ్ భూములను పట్టాలుగా మార్చడం, ప్రభుత్వ స్థలాలను రియల్ ఎస్టేట్ వ్యాపారుల పేరున మార్చడం వంటి అక్రమ వ్యవహారాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పిర్యాదులు వెళ్తున్నా కనీస చర్యలు చేపట్టకపోవడంపై స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెన్నూరు తహసీల్దార్ కార్యాలయం నుండే జిల్లా కలెక్టరేట్ కు అధికంగా పిర్యాదులు వెళ్తున్నప్పటికీ తహసీల్దార్కు కలెక్టరేట్ లో విధులు నిర్వహించే ఓ కీలక అధికారి అండదండలు మెండుగా ఉన్న కారణంగానే ఆయనపై వస్తున్న పిర్యాదులు చెత్తబుట్టలకే పరిమితం అవుతున్నాయని, దీనితో తహసీల్దార్ ఆగడాలకు హద్దు లేకుండా పోవడంతో పలు అసైండ్ భూములను ఆయన బినామీ పేరున పట్టాలుగా మార్చినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. చెన్నూరు తహసీల్దార్ కార్యాలయంలో అనేక అక్రమాలు జరుగుతున్నప్పటికీ ఉన్నతాధికారులు మామూలుగానే తీసుకుంటుండడం సమంజసం కాదని, ప్రజావాణిలో వచ్చిన పిర్యాదుల ఆధారంగా చెన్నూరు తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై ఉన్నతాధికారులు విచారణ చేపడితే భారీ అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉన్న మానేం లక్ష్మ కోర్టును ఆశ్రయించి న్యాయ పోరాటం చేస్తుందని, చట్టాలపై అవగాహన లేని మరెందరో అమాయకులు చెప్పులరిగేలా అధికారులు చేస్తున్న మోసాలను పసిఘట్టలేక చెప్పులరిగేలా కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారని, ఇప్పటికైనా చెన్నూరు తహసీల్దార్ కార్యాలయంపై దృష్టి సారించి అమాయక ప్రజలకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

#### కలెక్టర్ కు పిర్యాదు చేసినా స్పందించలేదు



పట్టణ శివారులోని సర్వే నెం 828లో గల ఎకరం భూమిలో గత నలభై ఏళ్లుగా మేమే సాగు చేసుకుంటున్నాము. కొత్త పట్టా పాసు పుస్తకం మంజూరవకపోవడంతో గత ఐదేళ్లుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాము. ఈ క్రమంలో గత రెండేళ్ల క్రితం చెన్నూరు తహసీల్దార్ నా భర్త పేరున గల భూమిని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి పేరున మార్చడంతో న్యాయం కోసం పలుమార్లు కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో పిర్యాదు చేశాం. అయినా ఫలితం లేకపోవడంతో న్యాయం కోసం కోర్టును ఆశ్రయించాం. కోర్టు ఆదేశాలతో తహసీల్దార్ తో పాటు ఏడుగురు రియల్ ఎస్టేట్ వ్యాపారులపై కేసు నమోదవడం హర్షనీయం. కోర్టును ఆశ్రయించడాన్ని జీర్ణించుకోలేని మా భూమిని తప్పుడు పద్దతిలో పట్టా మార్చుకున్న రియల్ వ్యాపారాలు బెదిరింపులకు మా పట్ల బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇటీవలే మేము సాగుచేసుకుంటున్న భూమిలో అక్రమంగా గుంతలు తవ్వారు. అదే విషయం పోలీసులకు పిర్యాదు చేసినా వారు స్పందించలేదు.

**- మానేం లక్ష్మ, భాదితురాలు**

#### కేసు నమోదైనట్లు నా దృష్టికి రాలేదు



సరైన ధ్రువీకరణ పత్రాల ఆధారంగానే పట్టా మార్పు జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఎట్టి పరిస్థితుల్లోను వ్యవహరించ. నాపై కేసు నమోదయినట్లు నా దృష్టికి ఇంకా రాలేదు.

**- మల్లిఖార్జున్, తహసీల్దార్ చెన్నూరు**

# సమాన హోదా కల్పించాలని హెచ్.ఎం.ఎస్ నాయకుల డిమాండ్..

**మందమర్రి, జనవరి 09(ప్రజాజ్యోతి):** మందమర్రి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించే వరకు అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించాలని కే.కే ఓసీపీ హెచ్.ఎం.ఎస్ నాయకులాలు మౌనిక మేనేజర్ శ్రీ రామరాజుకు వినతిపత్రం అందజేశారు. సింగరేణి సంస్థలో 27/12/2025 నాటికి గుర్తింపు కార్మిక సంఘం కాలపరిమితి ముగిసిందని పేర్కొన్నారు. 2023 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన కార్మిక సంఘం కాలపరిమితిని సెంట్రల్ డిప్యూటీ లేబర్ యూనియన్ న్యూ ఢిల్లీ రెండు సంవత్సరాలకు మాత్రమే పరిమితం అని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సింగరేణి సంస్థ తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. లేని యెడల ఎన్నికలు నిర్వహించే వరకు పోటీ చేసిన అన్ని సంఘాలకు సమాన హోదా కల్పించి కార్మిక సమస్యల పై చర్చించే అవకాశం ఇవ్వాలని అధికారిక సమావేశాలకు అన్ని సంఘాలను ఆహ్వానించి చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ ఇంచార్జ్ వెల్ది సుదర్శన్, మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బెద్దల విజయ్ కుమార్, నాయకులు పుల్లూరి మహేష్ పాల్గొన్నారు.



# రూటు మార్చి.. అధికారులను ఏమార్చి..

**- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులు**

**చెన్నూరు జనవరి 09(ప్రజాజ్యోతి):** కేవలం పది ట్రిప్పుల మట్టి అనుమతులతో కిష్టంపేట గ్రామానికి చెందిన ఓ వార్డు మెంబర్ దొడ్డిదారిన వందలాది ట్రిప్పుల మట్టి తవ్వకాలు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఉదంతం ఆలస్యంగా వెలుగు చూసింది. శుక్రవారం రోజున ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఇదే తరహాలో పదుల సంఖ్యలో అక్రమ మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్నట్లు స్థానికులు రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేశారు. స్థానికుల పిర్యాదు మేరకు సంఘటనా స్థలానికి రెవెన్యూ అధికారులు చేరుకోగా, రెవెన్యూ అధికారుల రాకను గమనించిన అక్రమార్కులు జేసీబీ, ట్రాక్టర్లతో అక్కడి నుండి జారుకున్నట్లు సమాచారం. ఈ వ్యవహారం స్థానికంగా చర్చనీయం కాగా, మంత్రి ఇలాకాలో రూటు మార్చి అక్రమార్కులు మట్టి దందా నిర్వహిస్తున్నప్పటికీ, కట్టడి చేయడంలో అధికారులు విఫలం అవుతున్నారంటూ స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు.

# లయన్ క్లబ్ ఆఫ్ కాగజ్నగర్ కొత్తపేట్ ప్రెసిడెంట్ లయన్ రతన్ గైన్ ఆధ్వర్యంలో రవీంద్ర నగర ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత వైద్య శిబిరం

**శ్రీ షైన్ మల్టీస్పెషల్టి ఆసుపత్రి సహకారంతో పాల్గొన్న డాక్టర్లు సిబ్బంది**

**జనవరి 9, సిర్పూర్(టి) నియోజకవర్గస్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని కాగజ్నగర్ మండలం రవీంద్ర నగర్ లోని ప్రభుత్వ యుపిఎస్ నెంబర్ 2 ప్రభుత్వ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కాగజ్నగర్ కొత్తపేట ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు లయన్ రతన్ గైన్ సహకారంతో వీరి అధ్యక్షతన జరిగిన ఉచిత మెడికల్ క్యాంపు కార్యక్రమంలో శ్రీ షైన్ మల్టీస్పెషల్టి ఆసుపత్రి, డాక్టర్లు సిబ్బంది పాల్గొని లయన్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ రతన్ గైన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. 131 మందికి చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు లయన్ క్లబ్ ఆఫ్ కాగజ్నగర్ కొత్తపేట అధ్యక్షులు లయన్ రతన్ గైన్ ఉచిత సేవ లను కొనియాడుతూ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ రతన్ గైన్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, సత్కరించిన గ్రామ అధికారి, అనంతరం లాయన్ క్లబ్ ఆఫ్ కాగజ్ నగర్ కొత్తపేట అధ్యక్షలు లాయన్ రతన్ గైన్ మాట్లాడుతూ... లయన్ క్లబ్ ఆఫ్ కాగజ్నగర్ కొత్తపేట ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ లయన్ క్లబ్ ఆఫ్ కాగజ్నగర్ కొత్తపేట నిరుపేదలకు అండగా సామాన్య మానవునికి తోడుగా మధ్యతరగతి వారికి ధైర్యంగా ఉంటూ మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ షైన్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

